TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867




తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 134 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 20 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-






# మీ అన్నగా నేనున్నా...

- ఆందోళనలు విరమించి పరీక్షలకు సిద్ధంకఉండి
- తరచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోవడం తప్ప ప్రయోజనం లేదు...

శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి : గ్రూప్ వన్ విషయంలో అపోహలు నమ్మవద్దని పదేళ్లలో కనీసం పట్టించుకోని వారి ఉచ్చులో పడవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కొన్ని పార్టీలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడాలనుకుంటున్నాయని వారు ఎలాంటి దుర్మార్గులో ఒకసారి నెమరువేసుకోవాలని సీఎం సూచించారు. గతంలో అభ్యర్థులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగేవారని, వాయిదాల వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్ష విధానాన్ని సమర్థించాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దయచేసి ఆందోళన విరమించి మెయిన్ పరీక్షకు హాజరుకావాలని లేదంటే బంగారు అవకాశాన్ని కోల్పోతారని సూచించారు."తరచూ పరీక్షల వాయిదాల వల్ల విద్యార్థులు నష్టపోతారు. గతంలో అభ్యర్థులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగారు. వాయిదాల వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఉంటుంది. ఏళ్ల తరబడి పరీక్షలకు సిద్ధమవుతుంటే తల్లిదండ్రులు బాధపడతారు. ఎవరూ బాధపడొద్దనే వేగంగా నియామకాల భర్తీ చేస్తున్నాం. కొందరి మాయమాటలు నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు. నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మారిస్తే కోర్టులు కొట్టివేస్తాయి. జీవో 55 ప్రకారం పోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేది. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:50 ఎంపికలో కూడా రిజర్వేషన్లు పాటిస్తున్నాం" అని సీఎం అన్నారు.

## - అభ్యర్థులపై లాఠీచార్జి చేయవద్దు

పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వని వారు ఇవాళ దగ్గరకు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జీవో 55ప్రకారం భర్తీ చేస్తే ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థులు నష్టపోతారని అందుకే జీవో 29తీసుకువచ్చినట్లు వివరించారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం గత ప్రభుత్వంలో ఏనాడైనా విద్యార్థులను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. అభ్యర్థులపై లాఠీచార్జీ చేయవద్దని కేసులు పెట్టవద్దని పోలీసులకు సూచిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర సాధనలో పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య చేసిన త్యాగం మరువలేనిదన్నారు.

### బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు...

# మావాళ్లను అరెస్ట్ చేశారు: హరీశ్ రావు




- గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజ్ శ్రవణ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- బండి సంజయ్ గంటల పాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదన్న హరీశ్ రావు

మిగతా »»2లో

# గ్రూప్ 1 అభ్యర్థుల చలో సెక్రటేరియెట్‌లో ఉద్రిక్తత

# - మద్దతు పలికిన విపక్షాలు

శాసనసభ / హైదరాబాద్ : సచివాలయం వద్ద గ్రూప్-1 అభ్యర్థుల ధర్నా - మద్దతుగా వచ్చిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు - ఇరు పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య వాగ్వాదం గ్రూప్ -1 అభ్యర్థుల పోరాటం ఇవాళ కూడా కొనసాగుతోంది. పరీక్ష యధాతథంగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించినా మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలంటూ మరోసారి ఆందోళనకు దిగారు. పరీక్షలు రద్దు చేయాలంటూ ర్యాలీగా సచివాలయానికి బయలుదేరారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వద్ద వీరికి బీఆర్ఎస్, బీజేపీ నేతలు మద్దతు పలికారు. అయితే ఈ సమయంలో బీఆర్ ఎస్, బీజేపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

మిగతా »»2లో



# సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఫోర్త్

## సిటీలో కాలుష్యం వెలువడని సిటీ నిర్మాణం

- ఫోర్త్ సిటీలో గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన పీజీఏ సంస్థ
- 200 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేసేందుకు పీజీఏ ముందుకొచ్చిందన్న మంత్రి
- దీని ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న

2



### రైతు భరోసాపై తుమ్మల నాగేశ్వరరావు

# చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు




- చేతకానితనంతో రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదన్న కేటీఆర్
- వానాకాలం సీజన్‌లో రైతుబంధు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టారన్న కేటీఆర్
- రైతుబంధును వాయిదా మీద వాయిదా వేస్తూ వచ్చారన్న కేటీఆర్

మిగతా »»2లో

## గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయి...

### అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు:



## డీజీపీ జితేందర్

మిగతా »»2లో

## 420లకు నా విజన్ అర్థంకాదు:

# సీఎం చంద్రబాబు

- రాజధాని అమరావతి నిర్మాణం పునఃప్రారంభం
- సీ ఆర్డీ యే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేసిన చంద్రబాబు
- అమరావతికి లక్ష కోట్లు ఖర్చవుతుందని తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం

2



## ఆ విషయంలో మన విద్యావ్యవస్థ విఫలమైంది: రాహుల్ గాంధీ

ఢిల్లీ / శాసనసభ : త్వరలో ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాంచీలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' సభలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీఏ సర్కారుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివాసీల గురించి బోధించడంలో మన విద్యావ్యవస్థ విఫలమైందని



వ్యాఖ్యానించారు. వారి హక్కులను హరిస్తున్నారు..

మిగతా »»2లో

## మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో నా ఇల్లు కూడా పోతుంది



శాసనసభ / హైదరాబాద్ : సింగపూర్ లో..దుబాయ్ లో ఏముండే.. ఇసుక తిన్నెలు తప్పా.. ఇంకేం ఉన్నాయని, ఇప్పుడు ఎలా మారిపోయాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రోడ్లు వెడల్పులో జూబ్లీహిల్స్.. బంజారాహిల్స్ లో పెద్ద పెద్ద ఇండ్లు కూల్చారని, మూసీలో లక్ష 50 వేల కోట్లు పెట్టినట్టు మాట్లాడుతున్నారని, .కేసీఆర్..కేటీఆర్..హరీష్ లు గొప్ప నీతిమంతుల లెక్క మాట్లాడుతున్నారన్నారు మంత్రి జూపల్లి. వీళ్ళ ఎంత గొప్పవాళ్ళు అంటే.. హరీష్.. ఒకప్పుడు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లావో తెలియదా..? అని ఆయన అన్నారు. రాజకీయ బాధ తప్పితే కేటీఆర్‌కి ఇంకో బాధ లేదని, గతంలో హరీష్‌రావు మంత్రి అయ్యిందే కాంగ్రెస్ భిక్షతోని MLA కాకుండా మంత్రి అయ్యావు.. అదేనా నీ జ్ఞానం అని ఆయన అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతం వసూలు డబుల్ బెడ్ రూం కి వెళ్లొద్దా అని ఆయన అన్నారు. మూసీ రివర్ ఫ్రెండ్ అభివృద్ధిలో నా ఇల్లు కూడా పోతుందని ఆయన అన్నారు.అంతేకాకుండా..'ఆ రోజు ఎమ్మెల్యే కాకుండా మంత్రి పదవి వద్దు అని అనేంత జ్ఞానం ఎక్కడ పోయింది హరీష్.. హుస్సేన్ సాగర్ నీ కొబ్బరినీళ్లు చేస్తానని కేసీఆర్ చేశాడా..? 8 లక్షల కోట్లు అప్పు చేసినా.. ఎందుకు కొబ్బరినీళ్లు కాలేదు. మీ పదేళ్ల పాలన పై Lb స్టేడియం లో చర్చ పెడదాం రా హరీష్.. అప్పులు ఎంత.. పదేళ్లలో అవినీతి ఎంత.. . ఎవరి దోపిడీ ఎంత. మీ ఆస్తులు ఎంత అనేది చర్చ పెడదాం రా. ఢిల్లీకి కప్పం గురించి కేటీఆర్ మాట్లాడుతున్నాడు.. ఢిల్లీకి డబ్బులు పంపింది మీరు కాదా.. పొరుగు రాష్ట్రాల్లో ఎన్నికలకు డబ్బులు పంపింది మీరు కదా..?'

## ఎన్నికల హామీలను నెరవేర్చటంలో ఎందుకు జాప్యం..

శాసనసభ / హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ అమలులో విఫలం అయ్యారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నిజామాబాద్ బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ..ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని నిలదీసే కర్తవ్యాలు మాకు ఉంటాయన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చటం లో ఎందుకు జాప్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సూటి ప్రశ్న అడుగుతున్నామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయింది.. రేవంత్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. కొత్త పెన్షల మాట దేవుడు ఎరుగు,ఉన్న పెన్షన్ లు పీకేస్తున్నారని, మూసీ ప్రక్షాళన కోసం లక్ష కోట్లు అనేది హాస్య పదమన్నారు.మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె అనే రకంగా ఉందని, ప్రజల దృష్టి మరల్చి ప్రయత్నాలు మానుకోండన్నారు ఈటల. హైడ్రా సమస్య,మూసి ప్రక్షాళన పై పోరాటం చేస్తామని, జీవో 29 దుర్మార్గమైన జీవో.దీన్ని సవరించాలన్నారు ఈటల రాజేందర్. రాజ్యాంగ బద్ధంగా జీవో లను అమలు చేయాలని, బండి సంజయ్ ర్యాలీ నీ అడ్డుకోవటాన్ని ఖండిస్తున్నామన్నారు. గ్రూప్ వన్ అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షలు వాయిదా వేయాలని, 50 శాతం రిజర్వేషన్ మెరిట్ ప్రకారం కేటాయించాలన్నారు.

## బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు: హరీశ్ రావు

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ వచ్చి గంటలపాటు నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపితే మాత్రం అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌ను హరీశ్ రావు ఖండించారు. బండి సంజయ్ గంటలపాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదని, కానీ తమ పార్టీ నేతలను వెంటనే అరెస్ట్ చేయడంతోనే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న చీకటి ఒప్పందం బట్టబయలైందన్నారు. బీఆర్ఎస్ నేతల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నట్టు తెలిపారు. రాజకీయాలు పక్కనబెట్టి ముందు విద్యార్థుల సమస్య పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపాలని హరీశ్ రావు హితవు పలికారు.

## సీఎం రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఫోర్త్ సిటీలో కాలుష్యం వెలువడని సిటీ నిర్మాణం: మంత్రి శ్రీధర్ బాబు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రిక ఫోర్త్ సిటీలో ఎలాంటి కాలుష్యం వెలువడని జీరో పొల్యూషన్ సిటీని నిర్మిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోర్త్ సిటీలో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (పీజీఏ) స్థానిక భాగస్వామి స్టోన్ క్రాఫ్ట్‌తో కలిసి ముందుకొచ్చిందని ఆయన వెల్లడించారు. ఈరోజు సచివాలయంలో పీజీఏ, స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు.ప్రభుత్వం సహకరిస్తే గోల్ఫ్ కోర్టులు, నివాస సముదాయాలు, హోటళ్లు, వినోద పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పీజీఏ, స్టోన్ క్రాఫ్ట్ సంస్థలు మంత్రికి తెలిపాయి. ప్రస్తుతం ముంబైలో షాపూర్జీ పల్లోంజీ సంస్థతో కలిసి గోల్ఫ్ సిటీ నిర్మిస్తున్నట్లు పీజీఏ ప్రతినిధులు వెల్లడించారు.సుమారు 200 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేయడానికి పీజీఏ కన్సార్టియం ముందుకొచ్చిందని, నిర్మాణం పూర్తైతే సుమారు 10 వేల మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి అన్నారు.

## 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు

గత ఐదేళ్లుగా మూలనపడిన రాజధాని అమరావతి పనులు నేడు మళ్లీ పట్టాలెక్కాయి. సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేయడం ద్వారా సీఎం చంద్రబాబు అమరావతి పునర్ నిర్మాణానికి నేడు తెరలేపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు... కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారని ఎద్దేవా చేశారు."నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు... తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్ అనే నినాదం ఉండేది. ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని... తమ వద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం.అమరావతిని పట్టుకుని శ్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. వర్షాలకు చెన్నై, హైదరాబాద్ లో నీళ్లొచ్చాయి. బెంగళూరులో జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్లు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి.అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. సుందర నగరంగా అమరావతి నిర్మాణం 1,631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది... నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు... అరాచకం శాశ్వతం కాదు... మనం చేసే మంచి పనులే శాశ్వతం. అమరావతిలో గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.

# మూసీ సుందరీకరణపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు



శాసనసభ / హైదరాబాద్ : కర్వాన్ డివిజన్, కేసరి నగర్ హనుమాన్ టెంపుల్ ప్రాంతంలోని మూసీ పరిధిలో పర్యటించారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ సుందరీకరణపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, మూసీ పరివాహక ప్రాంతంలో అనేక మంది పేద ప్రజలు ఒక్కో ఇటుక పేర్చి, కష్టపడి ఇండ్లు కట్టుకున్నారు. అందుకు ఇక్కడి ప్రజలే సాక్ష్యమన్నారు. 30 ఏండ్ల కిందటే ఇక్కడ నిర్మించుకున్న ఇండ్లకు కరెంట్ కనెక్షన్లతో పాటు నీటి సదుపాయం, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు ఇవ్వడం జరిగింది. అంతేకాదు ప్రభుత్వం ట్యాక్సులు కూడా వసూలు చేస్తోందని, గత 30 ఏండ్ల కింద నిర్మించుకున్న పేదల ఇండ్లను కూల్చాలనుకోవడం ఏమాత్రం న్యాయం కాదు. దీనిపై సీఎం రేవంత్ మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు కిషన్ రెడ్డి. పేద ప్రజల ఇండ్లు కూల్చడం ఏమాత్రం న్యాయం కాదని, అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా పేద ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం పనిచేయాలన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు ఒక్క ఇల్లు కట్టించలేదని, రెక్కాడితే గాని డొక్కాడనటువంటి వేలాది మంది ప్రజలు మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.అంతేకాకుండా..'నిజాం హయాంలో మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి మూసీ బ్యూటిఫికేషన్ చేయాలి. అంతకంటే.. ముందు డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించేలా కార్యాచరణను రూపొందించాలి. ఆ తర్వాత మూసీ సుందరీకరణ చేయాలి. పేదల గూడు కూలగొట్టి, సుందరీకరణ చేస్తామనడం ఎవరికోసం..? పేదల ఇండ్లు కూల్చే ఆలోచనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపసంహరించుకోవాలి. ప్రజల ఇండ్లు కూల్చి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని, రూ. 25 వేలు ఇస్తామంటూ చెబుతున్నాడు. దీనిని ప్రజలెవ్వరూ స్వాగతించట్లేదు. పేదల ఇండ్ల కూల్చాలనుకునే ముందు మమ్మల్ని జైలులో పెట్టి ఆ తర్వాత మీ కార్యాచరణ మొదలుపెట్టండి. ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలందరికీ బిజెపి అండగా ఉంటుంది. ధైర్యంగా ఉండాలని కోరుతున్నా. మూసీ సుందరీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్లు కూల్చుతూ చేస్తున్న విధ్వంసకాండకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తాం. రండి.. కదలిరండి.. రాష్ట్ర ప్రభుత్వ దుశ్చర్యకు వ్యతిరేకంగా పోరాటానికి దిగుదాం.' అని కిషన్ రెడ్డి అన్నారు.

## గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయి... అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు: డీజీపీ జితేందర్

కోర్టు ఆదేశాల ప్రకారమే గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయని, హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చునని తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గ్రూప్-1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.కోర్టు ఆదేశాల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని, కానీ నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతలను రక్షించాలనే నిన్న గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనను అరికట్టామన్నారు.ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై విచారణ జరుగుతోంది సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసు విచారణ సాగుతోందని, అందరూ సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపై ఆందోళనలు సరికాదన్నారు. అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులు అర్పిస్తామన్నారు.

## రైతు భరోసాపై తుమ్మల నాగేశ్వరరావు చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు: కేటీఆర్

రైతు భరోసాను రేపో... మాపో ఇస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు చెబుతూ వచ్చిందని, కానీ ఈరోజు తుమ్మల నాగేశ్వరరావు మాత్రం చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. చేతకానితనంతో రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. వానాకాలం సీజన్‌లో రైతుబంధును ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, తద్వారా లక్షలాదిమంది రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు.రైతుబంధు విషయంలో వాయిదా మీద వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వంపై అప్పుడే తమకు అనుమానం కలిగిందని తెలిపారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వదిలి పెట్టరన్నారు. ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... గద్దెనెక్కాక రైతులను ఏడిపిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నదాతల ఉసురు తగులుతుందని కేటీఆర్ శాపనార్థాలు పెట్టారు. రైతుబంధు పేరుతో కేసీఆర్ రూ.10 వేలు ముష్టి వేస్తున్నాడని, తాము రూ.15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడకు పోయాడని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టి... వారి జీవితాలను నాశనం చేసి... లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేయడానికి డబ్బులు ఉంటాయి కానీ... రైతులకు రూ.7,500 కోట్లు ఇవ్వడానికి లేవా? అని ప్రశ్నించారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చి రైతులను గోస పెడుతున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తారన్నారు.

## ఆ విషయంలో మన విద్యావ్యవస్థ విఫలమైంది: రాహుల్ గాంధీ

"గిరిజనుల చరిత్ర, వారసత్వం, సంస్కృతి, వైద్య విధానాలను భాజపా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దళితులు, గిరిజనులు, వెనకబడిన వర్గాల వారిని గౌరవిస్తున్నట్లు ప్రధాని మోదీ చెబుతున్నారు. కానీ, ఆయన మీ హక్కులను హరిస్తున్నారు. సంస్థల నుంచి బహిష్కరిస్తున్నారు. ఆర్థిక శాఖలో ఒక్క దళితుడు, గిరిజనుడు లేడు. ఆదివాసీల మూలాల గురించి బోధించడంలో మన విద్యావిధానం విఫలమైంది. మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అన్ని రకాలుగా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.నిజాయతీని నియంత్రించలేరు..కులగణన సమాజానికి ఎక్స్-రే వంటిదని రాహుల్ గాంధీ అన్నారు. దాన్ని ప్రధాని మోదీ వ్యతిరేకించారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను భాజపా నియంత్రిస్తోందన్నారు. కాషాయ పార్టీ రాష్ట్రానికి నిధులు, సంస్థలను నియంత్రించగలదేమో కానీ, నిజాయతీ కాదని వ్యాఖ్యానించారు. కాగా.. ఝార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో రాహుల్ పలు హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే వస్తే రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేస్తామన్నారు. ఇప్పటికే అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. సీట్ల పంపిణీపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## గోషామహల్‌లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ



శాసనసభ / హైదరాబాద్ : హైదరాబాద్ కలెక్టరేట్‌లో గోషామహల్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజా సింగ్, గణేష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. 144 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. మేడ్చల్ జిల్లాలోని రాంపల్లిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దీపావళి పండగ కొత్త ఇంట్లో జరుపుకునేలా పండగకు ముందే ఇళ్లు ఇస్తున్నామన్నారు. రాంపల్లి డబుల్ బెడ్ రూమ్స్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, మనకు వచ్చిన ఇంటిని, ఇంటి పరిసరాలను మంచిగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని, మూసీ పై రాజకీయ నాయకులు అనవసరంగా విమర్శలు చేస్తున్నారన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. మూసీ రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది గత ప్రభుత్వమే కదా.. అక్కడున్న పేద వాళ్ళని అక్కడే వదిలేస్తారా అని ఆయన వ్యాఖ్యానించారు. మూసీ లో ఉండే పేద ప్రజలకు ప్రత్యామ్నాయ ఇళ్లు, విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, అన్ని వర్గాల వారికి ఇబ్బందులు లేకుండా ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకొస్తున్నామన్నారు మంత్రి పొన్నం. తెలంగాణ ఏర్పాటు అయినపుడు మిగులు బడ్జెట్ తో అధికారం ఇస్తే.. ఇప్పుడు 7 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్ళిపోయారని, తెలంగాణ ఉద్యమంలో శవాల పైన పేలాలు ఏరుకొని శవ రాజకీయాలు చేశారన్నారు. బాధ్యతగల ప్రతిపక్షంగా సూచనలు చేయాలి గాని.. విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వ పక్షాన 144 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వానికి దూర దృష్టి ఉంది. పేద వాడి కన్నీరు తుడవడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఈ నెలాఖరుకి ప్రతీ నియోజకవర్గానికి మొదటి విడతగా పార్టీలకు అతీతంగా 3500 నుంచి 4 వేల వరకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నాం. ఇది మొదటి విడత మాత్రమే.. రాబోయే రోజుల్లో అర్హులైన పేద వాళ్ళందరికీ ఇళ్లు ఇవ్వడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో పేదలకు 20 లక్షల ఇళ్లు కట్టి ఇస్తాం. కేంద్ర సహకారం కూడా కోరుతున్నాం. దశాబ్దాల కొద్ది మూసీ లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మూసీ బెడ్ లో నివసించే వారికి మంచి జీవితం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీన్ని కూడా ప్రతిపక్షాలు వక్రీకరిస్తున్నారు. గత పదేళ్ళలో వాళ్ళు చేయలేని పనులు మేము చేస్తుంటే%ా% ప్రధాన ప్రతిపక్షం చిల్లర వేషాలు వేస్తుంది. మూసీ లో ఉన్నవారికి అన్ని వసతులతో ఇళ్లు, జీవనోపాధి కల్పిస్తున్నాం. మూసీ లో ఉండే పిల్లలను వారికి నచ్చిన స్కూల్స్ లో చేర్పిస్తున్నం. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే వాటా ను తెచ్చుకోవడంతో విఫలమైంది. పెయిడ్ ఆర్టిస్తులను తీసుకొచ్చి యూట్యూబ్ ల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు.' అని వ్యాఖ్యానించారు.ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. 'నా నియోజకవర్గ ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. వీళ్ళకి గతంలో ఇళ్లు సాంక్షన్ అయినా కూడా అప్పట్లో పట్టాలు ఇవ్వలేదు. కలెక్టర్ పట్టుబట్టి మీకు ప్రస్తుతం ఇళ్లు ఇస్తున్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇళ్లు లేని వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. నా నియోజకవర్గంలో ఉన్న నా ఓటర్లంతా వేరే చోటుకు వెళ్తున్నారని భాధ ఉన్నా.. మీ అందరికీ ఇళ్లు వచ్చాయని సంతోషంగా ఉంది.' అని ఆయన అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అన్ని వసతులు ఉన్న రాంపల్లి లో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లు ఇస్తున్నాం. ఇందులో 9 మంది దివ్యాంగులు ఉన్నారు.. వీరికి గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ లో ఇళ్లు ఇస్తున్నామన్నారు.

## వారికి రైతు భరోసా ఇవ్వలేము.. తుమ్మల సంచలన వ్యాఖ్యలు



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రైతులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రతీ సన్న ధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వమని స్పష్టం చేశారు. రూ.25 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం పంట వేయని భూములకు ఇచ్చిందన్నారు. రైతు భరోసా 7500 క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ఇస్తామన్నారు. మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామన్నారు.42 బ్యాంకుల నుంచి వివరాలు తెప్పించుకుని రుణమాఫీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 42 లక్షల లబ్ధిదారులకు, 25 లక్షల కుటుంబాలకు 31 వేల కోట్లు అవసరం అని.. 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఆగస్టు 15ననే చేశామన్నారు. 20 లక్షల మందికి ఇంకా రుణమాఫీ చేయాల్సి ఉందని తెలిపారు. 2 లక్షల పైన ఉన్న డబ్బులు కడితే రుణమాఫీ అవుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు లేని 3 లక్షల మందికి డిసెంబర్ లో కుటుంబ నిర్ధారణ చేసి వారికి కూడా రుణమాఫీ చేస్తాం. 2500కోట్ల రూపాయలు వేస్తామన్నారు. రుణ విముక్తి కావాలంటే కొత్త రుణాలు రావన్నారు. రూ.2 లక్షల పైన ఉన్న రుణాల వారి అంశం క్యాబినెట్ లో చర్చిస్తామన్నారు. పంటల భీమా గతంలో లేదు. ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అన్ని పంటలను కేంద్రం కొనుగోలు చేయాలి.. ఇప్పటి వరకు 20% కేంద్రం కొనుగోలు చేస్తుందని తెలిపారు.


# అపెండిక్స్ చేసి కడుపులో కత్తెరలు మరిచిన డాక్టర్.. 12 ఏళ్ల తర్వాత మళ్లీ

శాసనసభ / డెస్క్ : అప్పుడప్పుడు వైద్యులు చేసిన చిన్న నిర్లక్ష్యం కారణంగా బాధిత వ్యక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. గతంలో డాక్టర్లు ఆపరేషన్లు చేసిన సమయంలో కడుపులో కాటన్లు సహా చిన్న చిన్న పరికరాలు మరిచిపోవడం వంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయి.

ఇక్కడ కూడా అచ్చం అలాగే జరిగింది. ఓ మహిళ పొత్తికడుపు నొప్పితో ఆస్పత్రికి రాగా ఆమెకు అపెండిసైటిస్ వచ్చినట్లు తేలింది. దీంతో వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స చేసి ఇంటికి పంపించారు. కానీ ఆపరేషన్ జరిగిన తర్వాత కూడా ఆ మహిళకు మళ్లీ కడుపు నొప్పి మొదలైంది. నొప్పికి చాలా మంది వైద్యులను సంప్రదించి మందులు తీసుకున్నా కూడా ఉపశమనం లభించలేదు.

**కడుపులోనే కత్తెర**

ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 8, 2024న ఆమె మళ్లీ STNM ఆసుపత్రికి వెళ్లింది. అక్కడ వైద్యులు ఆమెకు ఎక్స్ రే చేయగా తన కడుపులో శస్త్రచికిత్స రెండు కత్తెరలు ఉన్నట్లు గుర్తించి వారు ఆశ్చర్యపోయారు. అనంతరం ఆమెకు ఆపరేషన్ చేసి కడుపులో నుంచి వాటిని వెంటనే బయటకు తీశారు. కానీ



వాస్తవానికి 2012లో ఆమెకు తీవ్రమైన కడుపు వస్తే తన ఇంటికి సమీపంలోని సర్ తుతోబ్ నామ్‌గ్యాల్ మెమోరియల్ (STNM) ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ సమయంలో వైద్యులు ఆమెకు అపెండిసైటిస్ శస్త్రచికిత్స చేసి ఇంటికి పంపించారు. కానీ ఆ సమయంలోనే డాక్టర్ రెండు కత్తెరలను ఆమె కడుపులోనే మరిచిపోయాడు.

**12 ఏళ్ల తర్వాత**

12 ఏళ్ల తర్వాత దానిని మళ్లీ గుర్తించారు. ప్రస్తుతం ఆ మహిళకు ఉపశమనం కలిగింది. కానీ 12 ఏళ్లుగా ఆ మహిళ మాత్రం నొప్పితో ఎంతో ఇబ్బందిపడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో అనేక ఆస్పత్రులకు వెళ్లినా కూడా వారు తన పరిస్థితిని గుర్తించలేకపోయారు. చివరకు మళ్లీ అదే ఆస్పత్రికి వస్తే కానీ సమస్య పరిష్కారం కాలేదు. ఈ సంఘటన సిక్కింలో చోటుచేసుకుంది. అయితే ఈ సంఘటన విషయంలో ప్రస్తుతం ఆ మహిళ తమకు ఫిర్యాదు చేయలేదని స్థానిక పోలీసులు తెలిపారు. మహిళ కడుపులో నుంచి వైద్యులు కత్తెరను తొలగించినట్లు విచారణలో తేలింది.

**కామెంట్స్**

వైద్యుల బృందం మహిళ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది. శస్త్రచికిత్స అనంతరం మహిళ పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసిన అనేక మంది మాత్రం ఆ వైద్యుడితోపాటు ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వైద్యం చేసిన డాక్టర్‌ను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక వేళ ఆ మహిళకు ఏదైనా జరిగితే వారి కుటుంబం పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిపోయింది.

# గ్రూప్-1 వాయిదా కుదరదు!



శాసనసభ /హైదరాబాద్ : ఈ మేరకు ఆదివారం కీలక ప్రకటన చేయనున్నట్లు తెలిసింది. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన, ప్రతిపక్షాల విమర్శలతో అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందన్న అభిప్రాయాల నేపథ్యంలో.. శనివారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మంత్రులతో సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో పొన్నంతోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.జీఓ 29 సారాంశం ఏమిటి, ఆ జీఓ వల్ల ఏ వర్గాలకైనా నష్టం జరుగుతుందా, జీఓ 55లో ఏముంది, ఈ జీవోల వల్ల భవిష్యత్తులో ఎలాంటి పర్యవసానాలుంటాయి అన్న అంశాలపై టీజీపీఎస్సీ అధికారులతోపాటు న్యాయనిపుణులతో మంత్రులు మాట్లాడారు. ఈ విషయంలో ఏ ఒక్క అభ్యర్థికి నష్టం జరగవద్దని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే, గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయవద్దని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

# పేదల కోసం 3 నెలలు కాదు.. మూడేళ్లు మూసీ పక్కనుంటా!



శాసనసభ /హైదరాబాద్ : "ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోయే వారి కోసం మూడు నెలలు కాదు.. మూడేళ్లు కూడా మూసీ పక్కన ఉండేందుకు సిద్ధం. నా చిన్నతనంలో నింబోలి అడ్డా, మొజంజాహి మార్కెట్ పక్కన మయూరి హోటల్‌లో ఉన్నాను. అవి మూసీకి దగ్గరగా ఉంటాయి. మహబూబ్‌నగర్ నుంచి వచ్చిన సీఎంకు హైదరాబాద్ గురించి తెలియకపోవచ్చు. చిన్నప్పటి నుంచీ ఇక్కడే ఉన్న నాకు తెలుసు" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవం, బ్యూటిఫికేషన్‌కు తాము వ్యతిరేకం కాదని, మూసీ పేరిట లూటిఫికేషన్, ఢిల్లీ మూటల దోపిడిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రజాధనం లూటీ చేసి ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టు అని ఆరోపించారు.నాగోల్‌లోని సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను శనివారం మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాల్లో ఎన్నికలున్నాయి. అక్కడి ఖర్చులకు రాహుల్ గాంధీకి పైసలు అవసరం. ఆ పార్టీకి ఉన్నది తెలంగాణ ఒక్కటే. కర్ణాటకలో ప్రభుత్వమున్నా అక్కడి సీఎం ముడా స్కాంలో ఇరుక్కున్నాడు. అందుకే తెలంగాణను కాంగ్రెస్ ఆర్థిక వనరుగా వినియోగించుకుంటోంది. మూసీ పేరిట ప్రజాధనం, హైడ్రాతో బిల్డర్ల వద్ద వసూలు చేసి పదవి కాపాడుకునేందుకు ఢిల్లీకి పంపుతున్నాడు. అయ్యా.. రేవంత్ రెడ్డి.. నీకు పదవి కాపాడుకునేందుకు పైసలు కావాలంటే మేం చందాలు వేసుకొని ఇస్తాం.ఢిల్లీకి పంపు. కానీ, పేదల కడుపు కొట్టి వేల కోట్ల దోపిడి చేస్తామంటే మాత్రం ఒప్పుకోం" అని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవాన్ని కేసీఆర్ ప్రభుత్వమే ప్రారంభించిందని, ఎస్‌టీపీల నిర్మాణం చేపట్టామని, మూసీకి ఇరువైపులా 15 బ్రిడ్జిలు నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. ఇవన్నీ పూర్తయ్యాక రివర్ బెడ్‌లోని 900 నిర్మాణాల యజమానులను ఒప్పించి వారికి ప్రత్యామ్నాయం కల్పించి సుందరీకరణ పనులు చేయాలని భావించామన్నారు. మూసీ వెంట రూ.10 వేల కోట్లతో ఎక్స్‌ప్రెస్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదించామని, మొత్తం ప్రాజెక్టుకు రూ.15-16 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. కొత్తగా రేవంత్‌రెడ్డి చేయాల్సిందేం లేదని, తమ హయాంలో రూపొందించిన ప్రణాళికలు అమలు చేస్తే చాలని పేర్కొన్నారు.తాము చేసిన పనులను రేవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకుంటున్నాడని, కేసీఆర్ కట్టించిన ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇస్తున్నాడని, తమ హయాంలో నిర్మాణం చేపట్టిన ఎస్‌టీపీలకు ఆయన ప్రారంభోత్సవం చేశాడని ఎద్దేవా చేశారు. "పాఠశాలల్లో చాక్‌పీసలకు పైసల్లేవు. ఆస్పత్రుల్లో మందు గోలీలకు డబ్బుల్లేవ్. బస్తీ దవాఖానాల్లో వైద్యులకు వేతనాలివ్వరు. హోం గార్డులకు జీతాలియ్యరు. రైతు భరోసా లేదు. రుణ మాఫీ చేయరు. తులం బంగారం ఇయ్యరు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులు లేవంటున్నారు. మరి మూసీకి రూ.1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు?" అని ప్రశ్నించారు. ఎవరికీ నష్టం చేయకుండా మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలని, బఫర్ జోన్‌లోని ఇళ్ల జోలికి వెళ్లవద్దని సూచించారు. అనుమతులిచ్చి.. ఆస్తిపన్ను, నల్లా, విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తూ బఫర్ జోన్‌లో ఉన్న వారిని కబ్జాదారులు అనడం ఏమిటని మండిపడ్డారు. "నదీ గర్భంలో పేదల ఇళ్లు ఉంటే మంచిది కాదు. కానీ, ఎంజీబీఎస్, మెట్రో స్టేషన్ ఉండొచ్చట. పేదల ఇళ్లు కూల్చి పెద్ద మాల్స్ కడతారట" అని ఎద్దేవా చేశారు.

# చలో సచివాలయం ఉద్రిక్తం..

శాసనసభ /హైదరాబాద్ : జీవో నెంబర్ 29ని రద్దు చేసిన తరువాతే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలంటూ గ్రూప్ వన్ అభ్యర్థులు నిర్వహించిన చలో సచివాలయం ఉద్రిక్తతకు దారితీసింది.అశోక్‌నగర్ చౌరస్తాలోని పిల్లర్ నెంబర్ 21 వద్ద గ్రూప్ వన్ అభ్యర్థులకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ మద్దతు ప్రకటించి స్వయంగా ఆందోళనలో పాల్గొన్నారు. అక్కడ నుంచి చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయానికి, ఆ తర్వాత అశోక్‌నగర్ చౌరస్తాకు చేరుకున్నారు. తమకు బాసటగా నిలిచిన బండి సంజయ్‌కు నిరుద్యోగులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మహిళలని కూడా చూడకుండా దారుణంగా కొట్టి 12 గంటలపాటు నిర్బంధించారని వాపోయారు.ఆ తర్వాత గ్రూప్ 1 బాధితులకు న్యాయం చేయాలంటూ అభ్యర్థులతో కలిసి బండి సంజయ్ రోడ్డుపై బైఠాయించారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేసేంత వరకు కదిలేది లేదని బండి సంజయ్ తేల్చి చెప్పారు. విషయం తెలుసుకున్న బీజేపీ యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి గ్రూప్ 1 అభ్యర్థులకు సంఘీభావం తెలుపుతూ రోడ్డుపై బైఠాయించారు. భారీగా తరలివస్తున్న నిరుద్యోగులను కట్టడి చేసేందుకు పోలీసులు ఇబ్బందులు పడ్డారు. నిరుద్యోగులను బయటకు రాకుండా అడ్డుకునేందుకు యత్నించారు. ముళ్లకంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు గంటసేపు అశోక్‌నగర్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

**పోలీసులు వెళ్లిపొమ్మన్నా భీష్మించిన సంజయ్**

ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు బండి సంజయ్ వద్దకు వచ్చి అక్కడి నుంచివెళ్లిపోవాలని అభ్యర్థించారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేసేంతవరకు కదిలేది లేదంటూ ఆయన నిరసనను కొనసాగించారు. ఆ తర్వాత సచివాలయం ముట్టడి కార్యక్రమానికి ర్యాలీగా బయలు దేరారు. గ్రూప్ 1 అభ్యర్థులతో కలిసి బండి సంజయ్ ర్యాలీగా సచివాలయ ముట్టడికి వెళ్తుండగా లోయర్ ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ దేవాలయం వద్ద బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఒక్కసారిగా ర్యాలీలో పాల్గొనేందుకు యత్నించారు. మాజీమంత్రి వి. శ్రీనివాసగౌడ్, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తదితరులు ర్యాలీలో పాల్గొనేందుకు యత్నించారు. వీరిని బీజేపీ



మహిళా కార్యకర్తలు అడ్డుకొని బీఆర్ఎస్ నేతలు గో బ్యాక్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు మధ్య వాగ్వాదం జరిగి ఉద్రిక్తత నెలకొంది. ర్యాలీలో పాల్గొనేందుకు యత్నించిన మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను పోలీసులు అరెస్టు చే శారు.

**బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య మళ్లీ వాగ్వాదం**

తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై మళ్లీ బైఠాయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ జత కలిశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు రాగానే మరోసారి బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా గ్రూప్ 1 అభ్యర్థులు, బీజేపీ నేతలు నినాదాలు చేశారు. 15 నిమిషాల పాటు బీఆర్ఎస్ నేతలు కూడా రోడ్డుపై బైఠాయించి బీజేపీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్రిక్తత పెరుగుతుండటంతో పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, దాసోజు శ్రవణ్ తదితరులను అరెస్టు చేసి అక్కడ నుంచి తరలించారు. ఆ తర్వాత సచివాలయం వైపు దూసుకుపోవడానికి ప్రయత్నించిన బండి సంజయ్‌ని పోలీసులు బలవంతంగా కారులో ఎక్కించారు. సంజయ్‌ని తీసుకెళుతున్న వాహనాన్ని గ్రూప్ 1 అభ్యర్థులు, బీజేపీ నేతలు కొద్దిదూరం వెంబడించారు. సంజయ్‌ని నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేర్చి ఊపిరిపీల్చుకున్నారు.

**చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బదిలీ**

శుక్రవారం ర్యాలీ నిర్వహిస్తున్న గ్రూప్ 1 అభ్యర్థులపై లాఠీఛార్జి చేయడంతో చిక్కడపల్లి పోలీసస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య బదిలీ అయ్యారు. ఆయనను స్పెషల్‌బ్రాంచి(ఎసబీ)కి బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

# మూసీకీ అడ్డుపడితే మరో పోరాటమే!

శాసనసభ /హైదరాబాద్ : నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిమంది ప్రజల జీవితాలతో ముడిపడ్డ మూసీ ప్రక్షాళన పనులను అడ్డుకుంటే మరో ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ నేతలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు.మూసీ పనులకు అడ్డంపడితే బీఆర్ఎస్ నేతల ఇళ్లను నల్లగొండకు చెందిన లక్షల మందితో కలిసి శాంతియుతంగా ముట్టడిస్తామని హెచ్చరించారు. మూసీకి అడ్డుపడే ప్రతి రాజకీయ పార్టీని నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజలు నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు వివిధ అనారోగ్యాలతో నానా అవస్థలు పడుతున్నారని.. ఇంకా వాళ్లు అలాగే చచ్చిపోవాలని కేటీఆర్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎవరు అడ్డొచ్చినా మూసీ విషయంలో వెనకడుగువేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.ప్రధాని మోదీ.. సబర్మతి, నమామీ గంగ ప్రాజెక్టులు చేపట్టినప్పుడు మాట్లాడని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల ఇప్పుడు మూసీకి ఎందుకు అడ్డంపడుతున్నారని ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని.. కిషన్‌రెడ్డికి ఏమీ తెల్వదని, అసలు ఆయన రాజకీయ నాయకుడే కాదని విమర్శించారు. శనివారం సచివాలయంలో మంత్రి మాట్లాడారు. మూసీ పరీవాహక పరిధిలోని కోటిమంది బతుకులు బాగు చ్జేసందుకే మూసీ పునరుజ్జీవనానికి శ్రీకారం




చుట్టామని, తమ ప్రభుత్వం ఏర్పడగానే మంత్రులంతా సీఎం రేవంత్‌ను కలిసి ఇదే విషయంపై చర్చించి మూసీకి పరిష్కారం చేయాలని కోరిన విషయాన్ని తెలిపారు. మూసీపై డీపీఆర్ చేసిన మెయిన్‌హార్ట్ టీ కంపెనీ 29 దేశాల్లో అద్భుతమైన కట్టడాలను నిర్మించిందని, అలాంటి కంపెనీపై ఎక్కడో పాకిస్థాన్‌లో కేసు అయ్యిందంటూ బురదజల్లడం దారుణమన్నారు. ఈ సందర్భంగా కాళేశ్వరం డీపీఆర్‌ను తయారు చేసిన వ్యాప్కోసను ఒడిసా గవర్నమెంట్ బ్లాక్ లిస్ట్‌లో పెట్టిందన్న విషయాన్ని గుర్తుచేశారు.మూసీపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చూయించిన కేటీఆర్.. ఆయన బంధువుల సంస్థ గ్లోబరినా పదుల సంఖ్యలో విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న విషయాన్ని ఎందుకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వేసి చూపించలేదని ప్రశ్నించారు.. కాళేశ్వరం డీపీఆర్ కోసం 2015 లోనే రూ.33కోట్లు చెల్లించారని గుర్తు చేశారు.

# రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర..



శాసనసభ /హైదరాబాద్ : రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని, ఇందులో భాగంగానే జీవో 29 జారీ అయ్యిందని బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ఉంచుతారా? రద్దు చేస్తారా? అన్నదానిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షను నిజాయితీగా నిర్వహించాలన్న ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. శనివారం గ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. అక్కడే సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గ్రూప్-1 పరీక్ష రద్దు కావాలని అభ్యర్థులెవరూ కోరుకోవడం లేదని, రీ షెడ్యూల్ చేయాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు టెన్షన్‌లో ఉన్నరు. వారు పరీక్ష రాసే పరిస్థితిలో లేరు. హైకోర్టులో 22 కేసులున్నయి. తీరా పరీక్ష రాసిన తర్వాత కోర్టు తీర్పు మరోలా వస్తే తమ కష్టం వృథా అవుతుందన్నదే అభ్యర్థుల ఆందోళన. భవిష్యత్తులో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే.. పరీక్షను రీషెడ్యూల్ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు' అని బండి సంజయ్ వివరించారు.సోనియాగాంధీ జన్మదినం తెలంగాణ నిరుద్యోగ యువతకు బలిదినం కాబోతోందని, ఆమె జన్మదినం వరకు కాంగ్రెస్ నాయకులు ఎంతమంది నిరుద్యోగులను బలి తీసుకుంటారోనని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్-1 అభ్యర్థుల మీద పోలీసులు జరిపిన లాఠీచార్జిపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కొంతమంది పోలీసులు హాస్టళ్లలోకి చొరబడి తమతో అరాచకంగా వ్యవహరించారని మహిళా అభ్యర్థులు తెలిపారని బండి సంజయ్ వెల్లడించారు. గర్భిణిని కూడా పోలీసులు కొట్టారన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నన్ను అరెస్టు చేసే దమ్ము ఎవరికి ఉంది?**

చలో సెక్రటేరియట్ ర్యాలీ సందర్భంగా తనను పోలీసులు అరెస్టు చేసినట్లు టీవీ చానళ్లలో వచ్చిన కథనాలపై కేంద్ర మంత్రి స్పందించారు. 'నన్ను అరెస్టు చేసే దమ్ము ఇక్కడ ఎవరికి ఉంది?' అని పేర్కొన్నారు. తనను అరెస్టు చేయలేదని, బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారన్నారు. కాగా, నిరుద్యోగుల ఆందోళనను విచ్ఛిన్నం చేసేందుకు బీఆర్ఎస్ భారీ కుట్ర పన్నిందని ఆరోపించారు. నిరుద్యోగులకు అండగా బీజేపీ నిర్వహించిన ర్యాలీలోకి బీఆర్ఎస్.. పథకం ప్రకారం చొరబడి విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నించిందన్నారు.అయితే, నిరుద్యోగులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ నేతలు వెనక్కి వెళ్లిపోయారని తెలిపారు. గ్రూప్-1 వివాదంపై చర్చ కోసం సీఎం రేవంత్ తనకు ఫోన్ చేశారంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని బండి సంజయ్ తెలిపారు. చర్చలకు ఎవరూ పిలువలేదన్నారు. గ్రూప్-1 అభ్యర్థులు ఒకరిద్దరు ముందుకు వస్తే, అధికారులతో మాట్లాడిస్తామని అధికారులు తనకు తెలియజేశారన్నారు. దీని గురించి అక్కడే ఉన్న అభ్యర్థులకు చెబితే.. చర్చలు అవసరం లేదని, పరీక్షను రీషెడ్యూల్ చేయాలని, జీవో 29 రద్దు చేయాలని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు.

**కేటీఆర్ యూజ్‌లెస్ ఫెలో**

పేపర్ లీకేజీలు చేయడం తప్ప, గ్రూప్-1 గురించి ఏం తెలుసంటూ కేటీఆర్ తన మీద చేసిన విమర్శపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. 'ఫాల్తు రాజకీయాలు చేస్తే రోడ్లపై ఉరికిచ్చి కొడతరు. ఇంకా మీ ప్రభుత్వం ఉందనుకుంటున్నారా? యూజ్‌లెస్ ఫెలో.. పిచ్చివాగుడు వాగితే రాళ్లతో కొడతరు.. మీ భాష, అహంకారం చూసే మీ అయ్య రెస్ట్ తీసుకుంటున్నరు. థూ.. నీ బతుకేంది అని మీ పార్టీ క్యాడరే ఛీత్కరించుకుంటున్నరు. మీదో బతుకా? మీరో మనిషా? మీదో మనిషి పుట్టుకా?' అని ధ్వజమెత్తారు. 'మీరు నా గురించి మాట్లాడుతారా? మీ చీకటి బతుకేందో మాకు తెల్వదా? మీరు, రేవంత్ ఒక్కటి కాదా? డ్రగ్స్ కేసు, మీ అయ్య పేరు ఉన్న ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం కేసు ఏమైంది? మరోసారి నా గురించి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే మీ చీకటి బతుకులు బయటపెడతా' నంటూ కేటీఆర్‌ను హెచ్చరించారు. 'మీరు డ్రగ్స్ తీసుకోలేదని, నేను పేపర్ లీక్ చేశానని మీరు, మీ అయ్య, మీ కుటుంబ సభ్యులు ఏ గుడికి వస్తారో వచ్చి ప్రమాణం చేయండి' అని కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ చేశారు. వారు అలా చేస్తే తాను ముక్కు నేలకు రాస్తానని, కేటీఆర్‌కు సెల్యూట్ చేసి క్షమాపణలు చెబుతానని ప్రకటించారు.

# అప్పుల కుప్పగా తెలంగాణ



శాసనసభ /హైదరాబాద్ : గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆరోపించారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసిందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుందన్నారు. శనివారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని స్థానిక కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, పాలక వర్గం సభ్యులు స్పీకర్ సమక్షంలో మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరి, సీఎం రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడుతానని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి మరో రూ.50 కోట్లు విడుదల కానున్నాయని స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని త్వరలోనే రాజేంద్రనగర్‌కు తరలించేలా సీఎం రేవంత్‌తో చర్చిస్తామన్నారు.

శాసనసభ
తెలుగు దినపత్రిక

ఆదివారం 20 అక్టోబర్ - 2024

## నాని.. నాయుడి గారి తాలుకా.?



దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో వరుస సూపర్ హిట్లు అందుకున్నాడు నటుడు నాని. ప్రస్తుతం సరిపోదా శనివారం సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న నాని తన తర్వాతి సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే.'దసరా' లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెలాతో మళ్లీ చేతులు కలిపాడు. విజయదశమిని పురస్కరించుకుని ఈ చిత్రం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా దసరా సినిమాను మించే స్థాయిలో ఉంటుందని కథ కథానాల్లో ఉహించని ట్విస్ట్‌లు ఉంటాయని సమాచారం.అయితే ఈ సినిమా టైటిల్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌కు నాయుడి గారి తాలుకా అనే టైటిల్ అనుకుంటున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై 'దసరా' నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా శ్రద్ధ కపూర్, జాన్వీ కపూర్ పేర్లు వినిపిస్తున్నాయి.

## శాస్త్రోక్తంగా చండీ హెూమం చేసిన రేణూ దేశాయ్..

## పాల్గొన్న అకీరా నందన్..



ప్రముఖ సినీ నటి రేణు దేశాయ్ తన నివాసంలో గణ పతి చండీ హెూమం నిర్వహించింది. శరద్ పూర్ణిమ సందర్భంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆమె తనయుడు అకీరా నందన్ కూడా పాల్గొన్నాడు.హెూమానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రేణు దేశాయ్ మన సంస్కృతి గొప్పతనాన్ని మన పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనంటూ సూచించింది. 'శరద్ పూర్ణిమ సందర్భంగా మా ఇంట్లో గణపతి, చండీహెూమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించాం. మన సాంప్రదాయలు, ఆచారాలను పిల్లలకు నేర్పించాలి. పూజ సమయంలో ఎలాంటి ఆర్భాటం లేకుండా, ప్రశాంతంగా భక్తి మీదనే దృష్టి పెట్టాలి' అని ఈ పోస్టులో రాసుకొచ్చింది రేణు దేశాయ్. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. కాగా రేణు దేశాయ్ కు దేవుడిపై భక్తి ఎక్కువ. ఈ క్రమంలోనే ఆమె తరచూ పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అదే సమయంలో పండగల పేరుతో కొందరు చేస్తోన్న హంగులు, ఆర్భాట కార్యక్రమాలను తప్పుపడుతూ ఉంటుంది. ఇటీవల వినాయక చవితి సందర్భంగా రేణు దేశాయ్ షేర్ చేసిన ఒక పోస్ట సంచలనంగా మారిన సంగతి తెలిసిందే ప్రస్తుతం సింగిల్ మదర్ గానే లైఫ్ ను లీడ్ చేస్తోన్న రేణూ దేశాయ్ తన పిల్లలు ఆద్య, అఖిరా నందన్ ల బాధ్యతలను చూసుకుంటుంది. పెళ్లి తర్వాత లకు దూరంగా ఉంటున్న ఆమె 'టైగర్ నాగేశ్వరావు' మూవీతో సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఇందులో ఆమె పోషించిన హేమలతా లవణం పాత్రకు మంచి ప్రశంసలు వచ్చాయి. దీంతో రేణూ మళ్లీ ల్లో బిజీ అవుతుందనుకున్నారు. కానీ అదేమీ జరగలేదు.

## 'గేమ్ ఛేంజర్' స్పెషల్ సాంగ్ కోసం భారీ బడ్జెట్



లెజెండరీ శంకర్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్యాన్-ఇండియా చిత్రం "గేమ్ ఛేంజర్" విపరీతమైన బజ్‌ను సృష్టిస్తోంది.కియారా అద్వానీ మరియు అంజలి హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం దాని మొదటి రెండు చార్ట్‌బస్టర్ పాటల విజయంతో ఇప్పటికే అంచనాలను పెంచింది. విపరీతమైన మరియు దృశ్యపరంగా అద్భుతమైన నిర్మాణాలకు పేరుగాంచిన శంకర్ "గేమ్ ఛేంజర్"తో మరోసారి తనను తాను అధిగమించాడు.ఈ చిత్రం యొక్క మ్యూజికల్ నంబర్‌ల కోసం కోట్లు ఖర్చు చేసినట్లు నివేదించబడింది. ఇప్పుడు, మూడవ పాట యొక్క గుసగుసలు ఉన్మాదం సృష్టించాయి. ఈ రానున్న మెలోడీకి 20 కోట్ల బడ్జెట్‌ను సూచించినట్లు నివేదికలు వచ్చాయి.ఈ పాట నుండి ఆశించిన గొప్పతనాన్ని మరియు దృశ్యమాన దృశ్యాన్ని సూచిస్తుంది. టాలెంటెడ్ థమన్ కంపోజ్ చేసిన మూడో పాట అక్టోబరు నెలాఖరున విడుదల కానుండడంతో అంచనాలకు మరింత ఆజ్యం పోసింది. అభిమానుల ఆనందానికి "గేమ్ ఛేంజర్" వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయడానికి షెడ్యూల్ చేయబడింది. ఇది పండుగ సీజన్‌కు సినిమాటిక్ ట్రీట్‌ను ఇస్తుంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రంలో అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర మరియు మరికొంతమంది కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ యాక్షన్ డ్రామా చిత్రం తెలుగు, తమిళం మరియు హిందీలో జనవరి 10, 2025న విడుదల కానుంది.

## పవన్ ఫాన్స్ కి పండగ లాంటి న్యూస్



పవన్ ఫ్యాన్స్ మాత్రమే కాదు మెగా ఫ్యాన్స్ కూడా ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నా ఒక అప్డేట్ తెర మీదకు వచ్చింది.అదేంటంటే సాధారణంగా హీరోల వారసులు ఉన్నప్పుడు వాళ్లు ఇప్పుడిప్పుడు సినీ రంగ ప్రవేశం చేస్తారా అని ఆసక్తికరంగా ఎదురు చూస్తూ ఉంటారు. ఇప్పటికే పలువురు హీరోలు కొడుకులు ఇంకా హీరోలుగా మారలేదు కానీ చిన్నపాటి అతిథి పాత్రలు చేసి మెప్పించారు. మహేష్ బాబు కొడుకు గౌతమ్ ఘట్టమనేని వన్ నేనొక్కడినే సినిమాలో నటించగా అఖిల్ అక్కినేని తన మొదటి సినిమా కంటే ముందే మనం సినిమాలో కనిపించాడు. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ కొడుకు అకిరా నందన్ ని కూడా ఒక సినిమాలో నటింప చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఆ సినిమా మరి ఏమిటో కాదు ఓజి. డివివి దానయ్య నిర్మాణంలో సుజిత్ రెడ్డి దర్శకత్వంలో ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఒక కీలకమైన పాత్ర కోసం అకిరా నందన్ ను నటింపచేయాలని సుజిత్ పవన్ కళ్యాణ్ ను కోరినట్లుగా తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. సుజిత్ ప్లాన్ ప్రకారం అయితే ఈ సినిమా ద్వారా ఆ కీరా నందన్ అతిథి పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇక ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక గ్యాంగ్ స్టర్ పాత్రలో నటించబోతున్నారు. ఆకీరా నందన్ ఆయన కుమారుడి పాత్రలోనే కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతానికి అఖీరా నందన్ చదువుకుంటున్నాడు. మ్యూజిక్ నేర్చుకునేందుకు అమెరికా వెళ్ళాడు. ఈ సినిమాలో నటిస్తాడా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

## బన్నీ రాజకీయం కొత్తగా ఉందిగా.. ఎన్టీఆర్‌ని వాడుకొని మెగా ఫ్యామిలీపై కక్ష తీర్చుకోబోతున్నాడా..!



ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రాజకీయం సరికొత్తగా మారింది.ఓ వైపు రాజకీయ నాయకుల రాజకీయం అందరిని ఆశ్చర్యపరుస్తుంటే మరోవైపు మెగా వర్సెస్ అల్లు రాజకీయం సరికొత్తగా అనిపిస్తుంది.గతంలో ఓ కార్యక్రమంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. మాస్ మహారాజ్ రవితేజని ప్రశంసిస్తూ నాగబాబు చేసిన కామెంట్స్ ఆసక్తికరంగా ఉన్నాయి. నాగబాబు మాట్లాడుతూ.. కొంతమంది నేను ఎందుకు పనికిరాను నా జీవితం ఇంతే అని బాధపడుతుంటారు. అలాంటి వాళ్లంతా రవితేజ జీవితం గురించి తెలుసుకోవాలి. రవితేజ తన కెరీర్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాడు. టాలీవుడ్ లో ఎనెర్జిటిక్ యంగ్ హీరోలు అంటే అందరూ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ పోతినేని పేర్లు చెబుతారు.అలాంటి యంగ్ హీరోలతో కూడా పోటీ పడే సత్తా రవితేజకి ఉంది అంటూ నాగబాబు ప్రశంసించారు.అంటే ఎన్టీఆర్, అల్లు అర్జున్‌ని నాగబాబు విమర్శించారని నాగబాబుపై ఇటీవల చాలా ట్రోలింగ్ జరిగింది. అయితే కొద్ది రోజులుగా మెగా ఫ్యామిలీపై గుర్రుగా ఉన్న అల్లు అర్జున్ వారిపై పెద్ద దెబ్బ కొట్టేందుకు ఎన్టీఆర్‌ని అస్త్రంగా వాడుకోబోతున్నట్టు తెలుస్తుంది. జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇద్దరికీ మంచి స్నేహం ఉంది. బావా.. బావా.. అని పిలుచుకుంటారు. తారక్ ని ఉపయోగించి విభేదాలు తన పుష్ప2 సినిమాపై పడకుండా ఉండేందుకు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు అల్లు అర్జున్ . దీనికోసం తనదగ్గరున్న సోషల్ మీడియా సైన్యంతోపాటు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను కూడా కూడగడుతున్నారు.



## సినిమాకు ముందే కమిట్మెంట్ ఇస్తారా..?

## రిపోర్టర్ ప్రశ్నకు అనన్య కౌంటర్..

టాలీవుడ్ ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలు హీరోయిన్లుగా రాణించడం చాలా కష్టం. ఇది ఒకప్పుడు వినిపించిన మాట. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. సినీరంగంలో తెలుగమ్మాయిలు కూడా వరుస ఆఫర్స్ అందుకుంటున్నారు.వైష్ణవి చైతన్య, అంజలి, అనన్య నాగళ్ల, రీతూ వర్మ వంటి స్టార్స్ ఇండస్ట్రీలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం వీరంతా చేతినిండా లతో బిజీగా ఉన్నారు. అయితే ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపించే కాస్టింగ్ కౌచ్ గురించి ఓ మహిళా రిపోర్టర్ హీరోయిన్ అనన్య నాగళ్లను ప్రశ్నించింది. కు ముందే కమిట్మెంట్ అడుగుతారా.. ? ఓకే చెప్తే ఒక లెక్క. లేదంటే ఇంకో లెక్క అంటూ మహిళా రిపోర్టర్ మాట్లాడుతుండగానే బుల్ షిట్ అంటూ కొట్టిపారేసింది అనన్య. అసలు విషయానికి వస్తే.. అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ చిత్రం పొట్టేల్. ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో నిన్న ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఓ మహిళా రిపోర్టర్ అనన్యను ప్రశ్నిస్తూ కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడింది.ఒక హీరోయిన్ కు లేదా.. ఆర్టిస్టుకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చేముందు కమిట్మెంట్ అడుగుతుంటారు. వేరే ఇండస్ట్రీలో అలా ఉండదు. మీరు ఎప్పుడైనా ఫేస్ చేశారా ? ఏం చెబుతారు మీరు అంటూ అడిగేసింది. ఇందుకు అనన్య స్పందిస్తూ.. "మీరు ఇంత హండ్రెడ్ పర్సంట్ కచ్చితంగా ఎలా చెబుతున్నారు. ఫస్ట్ అడుగుతారని.. అలాంటిదేం లేదు" అని చెప్పుకొచ్చింది అనన్య. మరోసారి సదరు మహిళా జర్నలిస్ట్ కమిట్మెంట్ గురించి ప్రశ్నించగా.. 'నేనెప్పుడు ఫేస్ చేయలేదు. ఇండస్ట్రీలో 50 శాతం పాజిటివ్, 50 శాతం నెగిటివ్ ఉంటుంది. కానీ ఎక్కువగా నెగిటివ్ వైపే చూస్తాం. అంతేకానీ ఇండస్ట్రీలో అవకాశం ఇచ్చేముందే కమిట్మెంట్ ఉంటుందనేది బుల్ షిట్. నేను ఆ బ్యాడ్ లాంగ్వేజ్ వాడుతున్నందుకు సారీ' అంటూనే కౌంటరిచ్చింది అనన్య.కమిట్మెంట్ ఇస్తే ఒక రేటు (రెమ్యునరేషన్).. ఇవ్వకపోతే మరో రేటు.. ఇది మీ ఇండస్ట్రీ వాళ్లే చెబుతుంటారు అని మరోసారి అడగ్గా.. ఇండస్ట్రీలో అలాంటి కమిట్మెంట్స్ ఏమి లేవని చెప్పుకొచ్చింది అనన్య. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరలవుతుంది. అనన్య నాగళ్ల మల్లేశం తో కథానాయికగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

### టీమ్ ఇండియా 107 స్కోరు కాపాడుకుంటుందా?

## గత రికార్డులు ఇలా..!



ఇంటర్నెట్ డెస్క్: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా భారత్-న్యూజిలాండ్ (IND vs NZ) జట్ల మధ్య తొలి టెస్ట్ జరుగుతున్న విషయం తెలిసిందే.తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే కుప్పకూలిన టీమ్‌ఇండియా.. రెండో ఇన్నింగ్స్‌లో పుంజుకుని 462 రన్స్‌కు ఆలౌటైంది. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (150) శతక్కొట్టగా, రిషభ్ పంత్(99), విరాట్ కోహ్లీ(70), రోహిత్ శర్మ (52) ఆకట్టుకున్నారు. ఈ క్రమంలోనే భారత జట్టు కివీస్‌కు 107 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో టీమ్‌ఇండియా ఈ పరుగులని డిఫెండ్ చేసుకుని సంచలన విజయం సాధిస్తుందా? లేక మ్యాచ్‌ను కివీస్‌కు అప్పగించేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో టెస్టుల్లో టీమ్‌ఇండియా గత రికార్డులను పరిశీలిస్తే తక్కువ స్కోరును కాపాడుకుని గెలిచిన సందర్భాలున్నాయి. క్రికెట్ చరిత్రలో భారత్ ఓ సారి 107 టార్గెట్‌ని కాపాడుకుంది. 2004లో వాంఖడే వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో రాహుల్ ద్రవిడ్ నేతృత్వంలో భారత్ 13 పరుగుల తేడాతో గెలిచింది. 107 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్‌ని 93 పరుగులకే కట్టడి చేసింది. 1981లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో భారత్ 143 పరుగులని డిఫెండ్ చేసుకుంది. ఆసీస్‌ని 83 పరుగులకే పరిమితం చేసింది. 1969లో ముంబయిలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్‌లో 188 పరుగుల టార్గెట్‌ని కాపాడుకుంది.

## టీమ్ఇండియా 462 ఆలౌట్.. న్యూజిలాండ్ లక్ష్యం 107



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 462 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలోనే కివీస్‌కు 107 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం న్యూజిలాండ్ టార్గెట్‌ని ఛేదించేందుకు బరిలోకి దిగింది. తొలి ఓవర్‌లో నాలుగు బంతులు పడిన తర్వాత ఒక్కసారిగా మబ్బులు కమ్మేసి భారీ వర్షం కురవడం మొదలైంది. దీంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌ల్లోకి చేరగా.. మైదాన సిబ్బంది గ్రౌండ్‌ని కవర్లతో కప్పి ఉంచారు. కాసేపటికే నాలుగో రోజు ఆటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ పరుగులేమీ చేయలేదు.సెకండ్ ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లలో సర్ఫరాజ్ ఖాన్ (150బీ 195 బంతుల్లో 18 ఫోర్లు, 3 సిక్స్‌లు) భారీ శతకం బాదగా.. రిషభ్ పంత్ (99బీ 105 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ (70), రోహిత్ (52), జైశ్వాల్ (32) పరుగులు చేశారు. కేఎల్ రాహుల్ (12), రవీంద్ర జడేజా (5), అశ్విన్ (15) నిరాశపర్చారు. ఒకదశలో 400/3తో బలమైన స్థితిలో నిలిచిన టీమ్‌ఇండియా.. కివీస్ బౌలర్లు కొత్త బంతిని అందుకున్న తర్వాత వేగంగా వికెట్లు కోల్పోయింది. కొత్త బంతితో భారత్ 62 పరుగులు మాత్రమే చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 3, విలియం 3, అజాజ్ పటేల్ 2, టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్ తలో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 46 పరుగులకు ఆలౌట్ కాగా.. కివీస్ 402 పరుగులు చేసింది.

## టీ బ్రేక్.. త్రుటిలో రిషభ్ పంత్ సెంచరీ మిస్..



బెంగళూరు: భారత్, న్యూజి లాండ్ (IND vs NZ) మధ్య జరుగుతున్న తొలి టెస్టులో నాలుగో రోజు ఆటలో రెండో సెషన్ ముగిసింది. టీ బ్రేక్ సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 438/6 స్కోరుతో ఉంది.దూకుడుగా ఆడిన రిషభ్ పంత్ (99బీ 105 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు)(Rishabh Pant) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. భారత్ ప్రస్తుతం 82 పరుగుల ఆధిక్యంలో ఉంది. రవీంద్ర జడేజా (4 బ్యాటింగ్) క్రీజులో ఉండగా.. కేఎల్ రాహుల్ (12) ఆరో వికెట్‌గా వెనుదిరిగాడు.సర్ఫరాజ్ ఖాన్ (150బీ 195 బంతుల్లో 18 ఫోర్లు, 3 సిక్స్‌లు) భారీ శతకం బాది ఔటయ్యాడు. సర్ఫరాజ్, పంత్ జోడీ 177 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. విరాట్ కోహ్లీ (70), రోహిత్ (52), జైశ్వాల్ (32) పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్, విలియం చెరో 2 వికెట్లు పడగొట్టగా..టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్ చెరో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా 46 పరుగులకే ఆలౌట్ కాగా.. న్యూజిలాండ్ 402 పరుగులు చేసింది.

## అద్భుతమైన ఇన్నింగ్స్.. నీ కష్టానికి ప్రతిఫలం: సర్ఫరాజ్ సెంచరీపై సచిన్



బెంగళూరు వేదికగా భారత్-న్యూజిలాండ్ మధ్య తొలి టెస్టు జరుగుతోంది. నాలుగో రోజు టీమ్‌ఇండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ బాదేశాడు. క్లిష్టమైన రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ ఖాన్ కేవలం 110 బంతుల్లోనే ఈ మార్క్‌ను అందుకున్నాడు. ఇది అతడి కెరీర్‌లో తొలి అంతర్జాతీయ సెంచరీ. అరంగేట్రం చేశాక నాలుగో టెస్టులోనే శతకం పూర్తి చేయడం విశేషం. ఈ నేపథ్యంలో క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఆటగాడు డేవిడ్ వార్నర్, సర్ఫరాజ్ ఖాన్ సెంచరీపై ప్రశంసలు కురిపించారు. అతడిని అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.సర్ఫరాజ్ ఖాన్.. జట్టుకి అవసరమైనప్పుడు ఇలాంటి ఒక ఇన్నింగ్స్ ఆడి నీ కెరీర్‌లో తొలి సెంచరీ సాధించడం చాలా గొప్ప విషయం - సచిన్కాగా సోషల్ మీడియాలో పలువురు సర్ఫరాజ్ ఖాన్ సెంచరీపై స్పందిస్తున్నారు. 'సర్ఫరాజ్‌కు టైం వచ్చింది' అని ఒకరు పెట్టగా.. 'ఇలాంటి మూమెంట్ కోసమే అతడు ఎదురు చూస్తున్నాడు', 'అద్భుత ప్రదర్శన చేస్తున్నావ్' అంటూ పలువురు అతడిని ప్రశంసిస్తున్నారు. ఇదిలా ఉండగా, తొలి ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసిన టీమ్‌ఇండియా 46 పరుగులకే ఆలౌటైన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో సర్ఫరాజ్ సహా అయిదుగురు ఆటగాళ్లు డకౌట్ అయ్యారు. బ్యాటింగ్‌కి దిగిన కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులు చేసింది.




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

# జిల్లా అనుబంధం

ఆదివారం 20 అక్టోబర్ - 2024 | పేజీలు : 4

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.



శాసన సభ ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో ఆదాబ్ హైదరాబాద్ పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ పైజరిగిన దాడిని ఖండిస్తూ టి యూ డబ్ల్యు జె టి జె ఎఫ్ (143) జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకి వినతి పత్రం అందజేశారు.

## పోలీసుల లాఠీచార్జ్..

## పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో దూరి.. అమ్మవారి విగ్రహాన్ని కొంతమంది ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సంఘటనపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ రోజు సికింద్రబాద్ బంద్ తో పాటు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వేలాదిగా తరలివచ్చిన నిరసన కారులను అదుపు చేసేందుకు ముత్యాలమ్మ ఆలయం వద్ద పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురికి తీవ్రంగా గాయాలై ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటనపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..లాఠీ చార్జీని ఖండించారు. అనంతరం సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ఇవాళ జరిగిన లాఠీఛార్జ్‌లో గాయపడ్డ వెంకట్, సాయిలను పరామర్శించడం బండి సంజయ్ పరామర్శించారు. అలాగే వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తక్షణమే ఆస్పత్రికి తీసుకెళ్లాలని స్థానిక పార్టీ నేతలకు సూచించారు. ఈ క్రమంలో బండి వారితో మాట్లాడుతూ.. బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బీఆర్ఎస్ గతే కాంగ్రెస్ కు పడుతుంది



శాసనసభ నిజామాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడుతోందని ఎంపీ ఈటల అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాగే చేస్తే ప్రజలు బొంద పెట్టారని, అదే గతి కాంగ్రెస్ కు పడుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా.. శనివారం నిజామాబాద్ కు వచ్చిన ఎంపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది కూడా పూర్తవకుండానే అప్పుడే ప్రజా వ్యతిరేకత మొదలైందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం ఘోరంగా దివాలా తీసిందని, పాఠశాలలు, కళాశాలల భవనాలకు కనీసం అద్దె కూడా చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజా వ్యతిరేక పనులు చేస్తే, ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టారని ఈటల గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అదే తరహా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుందని ఈటల హెచ్చరించారు. మూసీ అంశంలో తాము వ్యతిరేకం కాదని, అక్రమ కట్టడాలకు మాత్రం వ్యతిరేకమని ఈటల పేర్కొన్నారు. దానికి విధి విధానాలు కూడా ఖరారు చేయలేదన్నారు. వితంతువులకు రూ.4వేలు అందిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఆ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఈటల విమర్శించారు. గ్రూప్-1 విషయంలో ఇబ్బందులు కలిగించకుండా రాజ్యాంగబద్ధంగా వెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు. జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాత్కాలికంగా పరీక్షను వాయిదా వేసి సమస్యను పరిష్కరించాలని ఈటల ప్రభుత్వాన్ని కోరారు. అభ్యర్థులకు అండగా, సంఘీభావం తెలుపడానికి వెళ్లిన ఎంపీ బండి సంజయ్ ని అడ్డుకోవడం నియంతృత్వ వైఖరి అని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాము సభ్యత్వ నమోదు కోసం గ్రామాల్లోకి వెళితే అన్ని గ్రామాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు అనేక అంశాలపై వినతిపత్రాలు సమర్పిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రైతు భరోసా అర్హులందరికీ ఇంకా దక్కలేదని ఈటల అన్నారు.

## గ్రూప్-1 అభ్యర్థుల డిమాండ్లపై

## మంత్రి పొన్నం నివాసంలో చర్చలు..!



హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి : గ్రూప్-1 అభ్యర్థుల నిరసనలతో హైదరాబాద్ మహానగరం అట్టుడికిపోతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. గ్రూప్స్ అభ్యర్థుల డిమాండ్లు, జీవో 29 రద్దుపై మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ చర్చలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖలతో పాటు కాంగ్రెస్ పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కాగా గ్రూప్-1 అభ్యర్థుల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే గ్రూప్-1 అభ్యర్థుల డిమాండ్లు, జీవో 29 రద్దుపై రేపు ఉదయం కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై గ్రూప్-1 అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## రాసలీలలకు అడ్డాగా బీబీనగర్ ఎయిమ్స్






శాసనసభ న్యూస్ ప్రతినిధి నల్లగొండ : అఖిల భారత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ బీబీనగర్ లో రాసలీలల బాగోతం బయట పడింది . అనేక అనారోగ్యాలకు వైద్యం అందించే అత్యంత అధునాతనమైన ఆస్పత్రి ఇది. సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరోగ్యాలకు, తెలంగాణ వాసుల ఆశల దవఖానాలో సాయంత్రం దాటింది అంటే బాధ్యత కలిగిన అధికారులు, డాక్టర్లు ఎవరు ఉండరు. ఇన్ పేషేంట్ లకు వైద్య విద్యార్థులే దిక్కు. ఎంతో గొప్పగా చెప్పుకునే ఆసుపత్రిని పాలనాపరమైన అధికార యంత్రాంగం లేకనే సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలోనే రాత్రులు గడుస్తున్నాయనేది నగ్న సత్యం. పూర్తి వివరాల్లోకి వెళితే.. గత రాత్రి(మంగళవారం) భువనగిరి పట్టణానికి చెందిన ఒక మహిళ అనారోగ్యంతో ప్లేట్స్ లెట్స్ తగ్గడంతో హుటాహుటిన బీబీనగర్ లోని ఎయిమ్స్ ఆసుపత్రికి చికిత్స కొరకు వెళ్లారు. చికిత్స పొందుతున్న క్రమంలో ఆమెకు సంబంధించిన బంధువులు బయట నిరీక్షిస్తుండగా హాలులో స్త్రీ పురుషుడు అర్ధనగ్న దుస్తులతో అలింగనం చేసుకుంటూ ముద్దులతో అసభ్యకరంగా చేష్టలు కార్యక్రమాలు చేస్తున్న సంఘటనలు పేషెంట్ బంధువులు కళ్ళారా చూశారు. అంతలో ఒక వ్యక్తి సెల్ ఫోన్ లో జరుగుతున్న అశ్లీలతను చిత్రీకరించారు. అది గ్రహించిన సెక్యూరిటీ వచ్చి ఎందుకు తీస్తున్నావని హెచ్చరిస్తూ బెదిరించారు. అంతటితో ఆగకుండా పేషెంట్ బంధువు ఇదేమిటి రక రకాల అనారోగ్య సమస్యల బాధలతో ఆసుపత్రికి వస్తుంటారు. ఇక్కడ బయటికి కనపడేటట్లుగా హాలులో జరిగే కార్యక్రమాల గురించి అడగగా.. 'మా దగ్గర డాక్టర్ విద్య పూర్తి చేసిన వారు అలానే ఉంటారని, ఇదంతా సహజమే' అని ఓ సెక్యూరిటీ పేర్కొనడంతో అంతా అవాక్కయ్యారు. సెక్యూరిటీ అంతటితో ఆగకుండా ఇంకొంతమంది డాక్టర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో వచ్చి మీ సెల్ఫోన్లో చిత్రీకరించినది డిలీట్ చేసి సారీ చెప్పండి అంటూ హెచ్చరించగా.. పేషెంట్స్ బంధువులు మేము ఎందుకు సారీ చెప్పాలి.. జరిగినదే కదా, మేము చిత్రీకరించాం అని ఎదురు తిరగడంతో ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. తీరా పరిస్థితిని పరిశీలిస్తే ఎంతో మంది ఎన్నో ఆశలు పెట్టుకొని వచ్చే ఆసుపత్రిలో, ఉన్నత చికిత్స అందించే ఉత్తమమైన ఎయిమ్స్ లో రాష్ట్రానికే గర్వకారణంగా ఉన్న ఈ ఆసుపత్రిలో ఆలనా పాలన కరువైందనేది తెలుస్తుంది. సాయంత్రం ఐదు దాటితే సంబంధిత ఉన్నతమైనటువంటి బాధ్యత కలిగిన అధికారులు ఎవరూ ఉండరు. వైద్య విద్యార్థులు సెక్యూరిటీ తప్ప పరిపాలనాపరమైనటువంటి విభాగాలకు సంబంధించిన వారు ఎవరు రాత్రివేళ ఉండరనేది తెలుస్తుంది.

శాసనసభ

ఆదివారం 20 అక్టోబర్ - 2024

# నేడు ప్రమిద కన్వెన్షన్ లో దసరా ఆత్మీయ సమ్మేళనం

## - గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నేడుఆదివారం ఉదయం 10.00 గంటలకు బొంగుళూర్ చౌరస్తా, ప్రమిద కన్వెన్షన్స్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గం బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల దసరా సమ్మేళనం నిర్వహించబడును. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్ ), మాజీ మంత్రివర్యులు , ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. కావున ప్రతి గ్రామం నుండి, మున్సిపల్ వార్డుల నుండి బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు , ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు , అనుబంధ సంఘాల సభ్యులు , అభిమానులు పెద్దసంఖ్యలో నిర్ణయించిన సమయానికి పాల్గొన వలసిందిగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి తెలియజేశారు.

# స్వదేశీ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : కాసాల వెంకట్ రెడ్డి



**చండూర్ అక్టోబర్ 19 (శాసనసభ న్యూస్) :** ఈనెల 23 నుండి 27 తేదీ వరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్ హైదరాబాద్ యందు నిర్వహించు స్వదేశీ మేళా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇట్టి స్వదేశీ మేళా కార్యక్రమంలో చేనేత, స్వర్ణ కళాకారులు, ఫర్నిచర్ వస్తువులు, ఇత్తడి తయారీ, మట్టి పాత్రలు తదితర అనేక రకాల స్వదేశీ కుటీర ఉత్పత్తులను ఈ కార్యక్రమంలో ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. స్వదేశీ వారసత్వ కళలు, ఎన్నో రకాల ఉత్పత్తులు సందర్శ కులను కనువిందు చేసే ఇంతటి గొప్ప కార్యక్రమంలో అందరూ పాల్గొని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కాసాల పేర్కొన్నారు.

# న్యాయదేవత కళ్లకు గంతలు తీసి రాజ్యాంగం పెట్టడం హర్షణీయం - నారపాక అంజి



**చండూరు అక్టోబరు 19(శాసనసభ న్యూస్) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్ర చూడ్ బుధవారం తీసుకున్న నిర్ణయానికి యావత్ భారత దేశ సామాజిక ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు న్యాయదేవత కళ్ళకు కట్టిన గంతలను తొలగించి న్యాయదేవత చేతిలో రాజ్యాంగాన్ని పెట్టారు. రాజ్యాం గంలోని అన్ని చట్టాల ప్రకారం అందరికీ న్యాయం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తూ చండూర్ మండల లీగల్ సర్వీస్ అథారిటీ నారపాక అంజి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సామాన్య మానవునికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు సందే ఏసుకు పరామర్శ

## - యేసు మాతృమూర్తి దశదినకర్మకు ఆర్థిక సహాయం అందజేసిన దళిత రత్నాలు



**చింతపల్లి, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సందే ఏసు మాతృమూర్తి మరణించిన సంగతి తెలిసిందే. జరగబోయే దశదినకర్మ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దళిత సోదరులు ఏసు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వింజమూరు కృష్ణ మాదిగ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మాదిగ జాతిఅంతా ఇలాగే ఐక్యంగా ఒకరికొకరు తోడుగా ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కృష్ణ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మాసన పెద్దయ్య, కురుమేటి కృష్ణయ్య, వర్కాల చెన్నయ్య, బావండ్లపల్లి నల్ల కాశయ్య,ఆరెకంటి యాదయ్య ఏర్పుల డావలయ్య, కోడిదుటి లక్ష్మణ్, కోడిదుటి జంగయ్య, కోడిదుటి శంకర్,వైపాక జంగయ్య, డొంకు శేఖర్ ఆరకంటి యాదగిరి,శెట్టిపల్లి రవీందర్ తిరుమలాపురం, నల్ల శ్రీకాంత్, కురుమేటి వెంకటరమణ,పోలే యాదయ్య, పోలె రాజు ఏర్పుల శ్రీను తదితరులు అందరూ కలిసి తన వంతు సహాయంగా పదిహేను వేల రూపాయలు జమ చేసి తోటి బంధువైన సందే ఏసుకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఊరే భాస్కర్, సిద్ద సాయి కుమార్, పోలె రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతు తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ అప్రజాస్వామికం : వేముల రాజు



**దేవరకొండ అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గ్రూప్ 1 అభ్యర్థులకు మద్దతు తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐపీఎస్, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , ఇతర **BRS** పార్టీ నాయకులను అరెస్ట్ అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.......కేసీఆర్ గారు తీసుకొచ్చిన 95 శాతం లోకల్ రిజర్వేషన్లు తుంగలో తొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహారం ఉంది అని ఆయన అన్నారు.తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాకుండా.. వికీపీడియా ప్రామాణికం అంటుండటం బాధాకారం అని అన్నారు.గత నాలుగు రోజులుగా ఎండ, వానా అనక ఆందోళన చేస్తున్న గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు శోచనీయం, బాధాకారం అన్నారు.ఆందోళన చేస్తున్న అభ్యర్థుల్లో చాలా మంది రేపు ఉన్నతాధికారులు కాబోతున్నారు. వాళ్లను గొడ్ల మాదిరిగా లాక్కెళ్లుతూ కొడుతుండటం బాధాకరం అని,ఏ కారణం చేత మేము మొండిగా ఉన్నామో అన్నది అభ్యర్థులను పిలిచి కనీసం వాళ్లకు వివరణ ఇవ్వకపోవటం శోచనీయం, దారుణం అని అన్నారు.ఏ రాహుల్ గాంధీ, ఏ రేవంత్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు అశోక్ నగర్కు వెళ్లి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ పొంకనాలు కొట్టి గెలిచారు.. కానీ ఇప్పుడు వాళ్ల మాటలు కూడా ఆలకించని పరిస్థితి చూసి తెలంగాణ యువత క్షోభిస్తోంది అని తెలిపారు.ఉన్నతాధికారులు కావాల్సిన యు- వతతోనే ఇలా వ్యవహరిస్తున్నారంటే.. మిగతా యువతతో ఎలా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవాలి అని,రేవంత్ రెడ్డి గారు ఇప్పటికైనా స్పందించి వారితో మాట్లాడాలి అని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇంత మొండిగా, మూరంగా వ్యవహరించకుండా అభ్యర్థులతో చర్చలు జరపాలి. సాహేతుకమైన కారణాలు చెప్పాలి అని కోరారు.లేదంటే వాళ్లు డిమాండ్ చేస్తున్నట్లుగా ఎగ్జామ్స్ను పోస్ట్పోన్ చేయాలి అని,వాళ్లు ఊరికే వాయిదా వేయమని కోరటం లేదు. మధ్యప్రదేశ్లో ఇలాగే జరిగితే కోర్టు తీర్పు తర్వాత మళ్లీ పరీక్ష నిర్వహించే పరిస్థితి వచ్చింది అని,ప్రజా పాలన అంటూ పొంకనాలు కొట్టిన రేవంత్ రెడ్డి ఎందుకు ఈ నిరంకుశ నిర్బంధాలు?ఎందుకు చర్చలు జరిపేందుకు భయపడుతున్నావ్. ఎందుకు నాయకులను అరెస్ట్ చేసి గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నావ్ అని అన్నారు.ఇకనైనా సిగ్గు తెచ్చుకొని ప్రభుత్వం అభ్యర్థులతో చర్చలు జరపాలి. వాళ్ల వాదన విని ఎగ్జామ్స్ వాయిదా వేయాలి అని డిమాండ్ చేశారు.

# సాయి సిద్ధార్థ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు




**కొండమల్లేపల్లి, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ :** కొండ మల్లేపల్లి ఈనాడు ప్రతిభ పాటవ పోటీలలో భాగంగా ఇంటర్నెట్ వినియోగం - విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై 8, 9, 10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన పరీక్ష నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలు విద్యార్థులు ఇంటర్నెట్ వినియోగిం చడంపై అనుకూల అంశాలు, ప్రతికూల అంశాలు ఎన్ని ఉన్నాయో వివరంగా రాసారు.ఈ పరీక్షలలో విశాలచారి ప్రథమ బహుమతి, రియా రెండవ బహుమతి, సౌజన్య మూడవ బహుమతి సాధించారు.విద్యార్థులకు బహుమ తులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏ రాజశేఖర్ రావు, రాజు, ప్రసాద్, దుర్గా శంకర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



**చింతపల్లి, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** నాంపల్లి మండలం పసునూరు గ్రామానికి చెందిన రాపోతు సందీప్ తండ్రి జంగయ్య 21 డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. 12వ తేదీ సాయంత్రం దసరా సందర్భంగా చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో ఉన్న తన స్నేహితులను కలవడం కోసం టీఎస్ జీరో ఎఫ్ ఎల్ 3991 హొండా షైన్ బైక్ పై వెల్లాడు. అదే బైకు పై పసునూరుకు తిరిగి వస్తుండగా నెల్వలపల్లి గ్రామ శివారుకు రాగానే బైకు అదుపుతప్పి రోడ్డుపై పడిపోగా తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావంతో ఉన్న సందీప్ ను చికిత్స కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 12 గంటలకు మరణించాడు. ఈ విషయంపై తోకల యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు చింతపల్లి ఎస్ఐ బీనమోని యాదయ్య తెలిపారు.

శాసనసభ

ఆదివారం 20 అక్టోబర్ - 2024

## జమిలి ఎన్నికలను కేంద్రం ఉపసంహరించుకోవాలి : సిపిఎం




**దేవరకొండ అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** జమిలి ఎన్నికలను కేంద్ర లోని మోడీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐలయ్య డిమాండ్ చేశారు శనివారం నేరేడు కొమ్ము మండలంలోని పందిరి గుండు తండలో జరిగిన సిపిఎం శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జమిలి ఎన్నికల అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం సమైక్య విధానాలు దెబ్బతింటాయని ఆయన తెలియజేశారు రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని అయినప్పటికీ తథారి నరేంద్ర మోడీ 2014లో అధికారులకు వచ్చిన నాటి నుండి నేటి వరకు ఈ ఆలోచనలో ముందుకు తీయడమే కాక ఏమిలి ఎన్నికలనేవి ఇక ఏమాత్రం కాదని అవి దేశానికి అత్యంత ఆవశ్యకమైనవని 2020లో ప్రకటించారు వాస్తవంగా పార్లమెంటు ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి కుదిరించబడేందుకు దారితీస్తుందని తెలియజేశారు ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగిలిన కాలానికి మాత్రమే నిర్వహించ బడుతుంది రాజ్యాంగంలో ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్ని హక్కు పొందు పరచబడిందని పై కోవిదు సిఫారసుల వలన గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనతో సమైక్య విధానంపై దాడి మరింత కష్టంగా ఉన్నదని ఇది ఒక సగ తో కూడిన కేంద్రీకరణ నిర్ణయాలు చేసే అధికారం స్థానిక సంస్థలకు వికేంద్రకరించాలన్న ఉద్దేశానికి ఇది విరుద్ధమైనదని తెలిపారు లోకసభ శాసనసభలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగంలోని అనేక అంశాలను సవరించాల్సి నా. అధికరణ 172 అధికరణ 356 రాజ్యాంగ యంత్ర వైపల్యము ఇదేకాక ప్రజా ప్రాథమిక చట్టం మరియు ఇతర నిబంధనలకు కూడా సవరణ చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ప్రజాస్వామ్యం సమైక్య విధానాన్ని కోరుకునే పార్టీలన్నీ దీనిని వ్యతిరేకిస్తు. బాధ్యత ఉందని వారన్నారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, పాత్లావత్ రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య మండల కార్యదర్శి నాగటి నాగరాజు, నాయకులు భీముడు, మాన్సింగ్, హస్నానాయక్, కుమార్,జానీ,ఆంజనేయులు,ముత్యాలు, వెంకటేష్,యాదయ్య,వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన - కర్నాటి విద్యాసాగర్



**చండూర్ అక్టోబర్ 19 శాసనసభ న్యూస్) :** ఇటీవల ప్రమాదానికి గురైన చండూర్ మండలంలోని బంగారిగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె వెంకటయ్య ని హయత్ నగర్ లోని తన నివాసంలో పరామర్శించి యోగ క్షేమలు అడిగి తెలుసుకొని మనోధైర్యంగా ఉండాలని ఏ ఆపద వచ్చిన మీకు అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేవీఎస్ ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విద్యాసాగర్ భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి నాయకులు బొమ్మరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే చెల్లించాలి.

### - బిజెపి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి - మాదగోని నరేందర్ గౌడ్



**చండూర్, అక్టోబర్ 19 (శాసనసభ న్యూస్) :** చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే చెల్లించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోతే విధ్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఫీజు బకాయిలను చెల్లించాలని కాలేజీ యాజ మాన్యాలు కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తామనే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని,దీని వల్ల విద్యార్థుల భవిష్యత్తును కోల్పోతారన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వంతో శాంతియుతంగా పరిష్కరించు కోవాలని కాలేజీ యాజ మాన్యాలు కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను ఇవ్వకపోవడం తో పైచదువులు చదవలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పూర్తి ఫీజు ను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ప్రస్తుతం ఉన్న స్కాలర్షిప్ 500 నుంచి 20 వెలకు పెంచాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు బకాయిలు మొదటి ప్రాధాన్యతగా భావించి బడ్జెట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆదిబట్ల మున్సిపాలిటీ - 65 లక్షల రూపాయలతో

### అభివృద్ధి పనులను ప్రారంభించిన చైర్ పర్సన్ మర్రి నిరంజన్ రెడ్డి.




**ఆదిబట్ల, అక్టోబరు 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,13,14 వార్డు లలో మున్సిపాలిటీ నిధులు 65 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని దశలవారీగా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో విడతల వారీగా నిధులను కేటాయించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి,మర్రి అర్చన రామ్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి పొట్టి ఐలయ్య, ఆదిభట్ల మున్సిపాలిటీ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ గౌడ్, బొంగ్లూర్ మాజీ సర్పంచ్ పల్లె గణేష్ గౌడ్,నాయకులు పయిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ,డిఈ కుమార్, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో చోటు కల్పించాలని ఎమ్మెల్యేకు విన్నపం



**మంచాల, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ లో చోటు కల్పించాలని శనివారం నాడు మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకున్న కాంగ్రెస్ పార్టీ మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్. ఈ సందర్భంగా బుగ్గ రాము లు మాట్లాడుతూ మాతాత ముత్తాతలు, మాకుటుంబం కాంగ్రెస్ పార్టీలో ఆనాటి నుండి ఈనాటి వరకు నేను కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం పని చేస్తున్నానని అన్నారు. 1988 సంవత్సరంలో సర్పంచిగా కమ్యూనిస్టు పార్టీపై పోటీచేసి, ఆనాడు జరిగిన గొడవల్లో ఓడిపోవడం జరిగింది. ఆనాడు జరిగిన గొడవల వల్ల గాయాలు కావడం జరిగిందన్నారు. మళ్లీ తర్వాత 2001 సంవత్స రంలో కాంగ్రెస్ పార్టీ తరుపున అభ్యర్థి కూడా లేక పోవడంతో నా భార్య ను సర్పంచ్ గా పోటీలో ఉంచాను అప్పుడు కూడా ఓడిపోవడం జరిగింది. ఆనాడు జరిగిన గొడవల వల్ల నాకు ఆస్తి నష్టం జరగడమే కాకుండా అనేక రకాలుగా నాపై అక్రమ కేసులు పెట్టడంతో ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. నా కుటుంబాని కి ఎలాంటి నష్టం జరిగినా ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీలో కొనసాగుతున్నానని అన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి నాకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో చోటుకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి పండరినాథ్ గౌడ్,గౌడ సంఘం నాయకుడు మారగోని సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లు పెంచకపోతే

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటాం

### - వీహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య.





**యాచారం అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశం యాచారం మండల కేంద్రంలో గల వికలాంగుల భవనంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ ఆసరా పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా నేటికి హామీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఆధరువు లేని వారికి ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత 44 లక్షల మంది ఆసరా పింఛన్ల దారులను మర్చిపోవడం దారుణమని తెలిపారు. పింఛన్లు పెంపు కోసం ఏ పార్టీ మాట్లాడకపోయినా 44 లక్షల మంది ఆసరా పింఛన్దారులకు అండగా మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి అని తెలిపారు. త్వరలో గ్రామ గ్రామాన వికలాంగులను వితంతులను వృద్ధులను ఏకం చేసి సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఉచిత ప్రయాణం అనిచెప్పి మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం చేసి కాలులేని వారు కళ్ళులేని వారు మాట రానివారికి ఉచిత ప్రయాణం చేయకపోతే వికలాంగుల మీద ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా పింఛన్లు పెంచాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం జిల్లా కేంద్రంగా త్వరలో 5000 వేల మంది ఆసరా పించన్ దారులతో జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. సమావేశం అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కరంటోత్ శ్రీనివాస్. జిల్లా ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సలీం ,కొండాపురం బాలరాజు,కందుకూరు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు యాచారం జంగయ్య, మద్దెల బాలరాజ్ ,గువ్వల యాదయ్య ,జిల్లా సహాయ కార్యదర్శిలు ముక్కెర పాండు, పల్స శంకర్ ,కేశంపేట్ మైసయ్య, బైకని సత్తయ్య, కడ్తాల్ వెంకటేష్ , వడ్డెర వెంకటేష్ మాదుగుల బిక్కు నాయక్,ఆకుల సంజీవ ,జిల్లా ప్రచార కార్యదర్శులు కందుకూరు నాగరాజు, చెరుకూరు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి, అక్టోబర్ 19**
**శాసనసభ న్యూస్ ప్రతినిధి**

తీదేడు ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, చింతపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు దాసరి శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా, శనివారం నాడు తీదేడు మాజి సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ధరణీపతి రమణారావు, వడ్లకొండ యాదయ్య తదితరులు కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# వాటర్ ట్యాంక్ ప్రజలను భయపెడుతోంది

- వావిళ్ళపల్లిలోని కాలం చెల్లిన వాటర్ ట్యాంక్ నిర్మించిన 43 ఏళ్లు
- పై కప్పు, పెచ్చులు ఊడి పడుతుండడంతో భయబ్రాంతులకు గురువుతున్న ప్రజలు
- నూతన వాటర్ ట్యాంక్ నిర్మించాలని కాలనీ వాసుల విజ్ఞప్తి







**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 19 శాసనసభన్యూస్ :**
సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో పీర్లకొట్టం ముందున్న నీళ్ల ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుని సిమెంట్ పెచ్చులు ఊడి పడడంతో ట్యాంక్ చుట్టుపక్కల నివసిస్తున్న ఇండ్ల ప్రజలు ఎప్పుడు కూలుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. ఊరికి నిత్యం నీటిని సరఫరా చేసే ట్యాంక్ ఇప్పుడు శిథిలావస్థకు చేరుకుంది. అప్పుడెప్పుడో 1981 లో నిర్మించిన ఈ వాటర్ ట్యాంక్ కాస్త ఇప్పుడు చివరి దశకి చేరుకుని అప్పుడప్పుడు పెచ్చులు ఊడి పడడంతో పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయి. పొద్దంత కాయ కష్టంచేసి ఇంటికొచ్చి నిద్రపోతే గట్టిగా వస్తున్న శబ్దాలకు ఇరుగుపొరుగు ప్రజలు భయబ్రాంతులకు గురై రాత్రంతా నిద్రకాచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా ట్యాంక్ లోకి రాత్రి సమయంలో నీళ్లు వస్తుండడంతో ట్యాంక్ ఓవర్ ఫ్లో అయి గోడలపైన పడడంతో ఇమ్ము వచ్చి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు పాడవుతున్నాయని ఇండ్ల పక్కల వాళ్ళు ఆరోపిస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామ పెద్దలు, ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే శిథిలావస్థలో ఉన్న ట్యాంకును భూస్థాపితం చేసి అదే స్థానంలో కొత్త ట్యాంక్ నిర్మించాలని చుట్టుపక్కల నివసిస్తున్న ఇరుగుపొరుగు ప్రజలు కోరుతున్నారు. గూని యాదయ్య, నారాయణ-స్వామి, కొంక చంద్రయ్య, కొంక కాశయ్య, కొంక కొండయ్య, కొంక శ్రీను తదితరులు ఆరోపించిన వారిలో ఉన్నారు.

# విద్యుత్ లైన్ మెన్ వడ్లకొండ యాదయ్య సేవలు అమోఘం

### - బదిలీపై వెళ్తున్న లైన్ మెన్ యాదయ్యకు మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు, విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానం.



**చింతపల్లి, అక్టోబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం,తీదేడు(వెంకటంపేట)గ్రామ విద్యుత్ లైన్ మెన్ వడ్లకొండ యాదయ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా లైన్ మెన్ వడ్లకొండ యాదయ్య ను తీదేడు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సన్మానించి మాట్లాడుతూ లైన్ మెన్ యాదయ్య తీదేడు సబ్ స్టేషన్ పరిధిలో 20 సంవత్సరాలు పని చేసి ప్రజల మన్నలను పొందారని, యాదయ్య ప్రజాలందరితో కలిసిమెలిసి పనులు చేసేవారన్నారు.యాదయ్య చిన్న,పెద్ద తేడా లేకుండా తన విధులలో అందరిని కలుపుకొని పోయేవారని,ఆయన బదిలీ పైన పోతుంటే గ్రామ ప్రజాలు చాలా బాధపడుతున్నారని అన్నారు.బదిలీపైన వెళ్తున్న లైన్ మెన్ యాదయ్య ను గ్రామ ప్రజలు, రైతులు, విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు . ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, రామవత్ శ్రీనివాస్ నాయక్,గంటల చంద్రమౌళి,మెండే రాములు,విద్యుత్ సిబ్బంది: శ్రీను, నరేష్, సర్వర్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.